పార్కుల్లో డస్ట్ బిన్ల ఏర్పాటు

డస్ట్‌బిన్ల ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, మార్చి 24 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పార్కుల్లో డస్ట్ బిన్లను ఏర్పాటు చేయిస్తున్నామని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం జయనగర్, ఎస్బీఐ కాలనీ తదితర కాలనీ పార్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కుల్లో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి , హార్టికల్చర్ సూపర్‌వైజర్ మహేశ్, మహిళానేతలు విజయ, అనురాధ పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే

మన్సురాబాద్, మార్చి 24: మన్సురాబాద్ డివిజన్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూకేజీ నుంచి ఒకటో తరగతిలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను పురస్కరించుకొని పట్టాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అకడమిక్ డైరెక్టర్ ఆఫ్ ప్రీ ప్రైమరీ కాకతీయ స్కూల్స్ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు విద్యాబోధనలు చేస్తూ వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పరిమళ పాల్గొన్నారు.

హబ్సిగూడ సిగ్నల్ వద్ద డీసీఎం బీభత్సం

ఉప్పల్, మార్చి 24:హబ్సిగూడ సిగ్నల్ ప్రమాదాలకు వేదికగా మారింది. గతంలో పలుమార్లు ప్రమాదాలు జరగడం దీనికి సంకేతం. హబ్సిగూడ సిగ్నల్ వద్ద సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. డీసీఎం బ్రేక్ ఫెయిల్ కావడంతో సిగ్నల్ వద్ద ఆగి ఉన్న మూడు బైకులపైకి వేగంగా దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్‌తో పాటు బైకులపై ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. బైక్‌పై ఉన్న ఒక మహిళకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను సమీపంలోని దవాఖానకు తరలించారు. ఘటన జరిగిన సమయంలో ఒక వ్యక్తి తృటి లో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అయితే, అతని బైక్ పూర్తిగా ధ్వంసమైంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్ శుభోదయ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

చంపాపేట, మార్చి 24: కాలనీలో రోడ్ల నిర్మాణానికి ముందు భూగర్భ డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ శుభోదయ కాలనీలో జలమండలి అధికారులతో కలిసి పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో కాలనీ వాసులు తమ కాలనీ ఏర్పాటు క్రమంలో నాటి జనాభాకనుగుణంగా ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ ఉందని, నేటికి అదే డ్రైనేజీ పైప్‌లైన్లు ఉండటం మూలంగా తరుచూ డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. దీంతో తామంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, డ్రైనేజీ సమస్య పరిష్కారం చేయకుండా నూతనంగా రోడ్లు నిర్మిస్తామని కాలనీ వీధుల్లో తవ్వకాలు చేపట్టారని, డ్రైనేజీ సమస్య పరిష్కరించకుండా రోడ్లు నిర్మిస్తే తిరిగి సమస్య మొదటికే వస్తుందని, కాలనీలో డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టి రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే వెంటనే స్పందించి మాట్లాడుతూ ఈ కాలనీ రోడ్లు పూర్తిగా కంకర తేలి ఛిద్రమ య్యాయని గుర్తించి గతంలోనే నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముందుగా డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టి రోడ్లు నిర్మించాలన్న ఉద్దేశంతో పనులు కొనసాగింపులో కొంత కాలం ఆలస్యం అయిందన్నారు. డ్రైనేజీ విస్తరణ పనులు చేపట్టాకే రోడ్లు నిర్మించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు సిబ్బంది రమ్యభారతి,షబ్బీర్, శ్రీహరి, శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువులోకి మురుగు చేరకుండా చూడాలి



జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ నరసింహారెడ్డి

మన్సురాబాద్, మార్చి 24: మన్సురాబాద్ డివిజన్ పరిధి పెద్ద చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్‌పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. చెరువు ఎగువన ఉన్న భూముల విషయంలో కోర్టులో కేసులు నడుస్తున్నందున కాల్వకు అడ్డుకట్ట వేయడం సాధ్యపడటం లేదని దీనివలన మురుగునీరు చెరువులోకి చేరుతుందని జోనల్ కమిషనర్ దృష్టికి కార్పొరేటర్ తీసుకువచ్చారు. కోర్టులో కేసులు ఉన్నందున మురుగునీటి శుద్ధికోసం పెద్దచెరువు ప్రాంగణంలో ఎస్టీపీని ఏర్పాటు చేయాలని దీంతో సమస్య పరిష్కారమవుతుందని కార్పొరేటర్ తెలిపారు. ఎస్టీపీ ఏర్పాటు వలన మురుగు నీరు శుద్ధి కావడంతో పాటు సుమారు 60 నుంచి 70 కాలనీలలో భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పెద్ద చెరువు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు నాంపల్లి రామేశ్వర్, వేమారెడ్డి, వెంకట్ రామ్, భూమి రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

బహుమతులు అందజేస్తున్న మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి

కందుకూరు,మార్చి 24: యువకులు ఆటల్లో రాణించాలని మండల పరిధిలోని నేదునూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కాసుల రామ కృష్ణారెడ్డి తెలిపారు. గ్రామంలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. నేదునూరు విన్నర్ టీంకు రూ.10 వేలు మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ రన్నర్ టీంకు రూ.5 వేలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ ధర్మకర్త కాసుల అంజిరెడ్డితో కలిసి మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు లోనై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. దేశ,రాష్ట్ర ,భవిష్యత్తు యువకులపై ఆధారపడి ఉందని వివరించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమంజసమని గెలిచినవారు ఉప్పొంగిపోకుండా ఓడినవారు మదన పడకూడదని పేర్కొన్నారు. సమష్టిగా ఉంటూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు మనోహర్, అభిలాశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొర్ర సురేశ్, రాజు ,లక్ష్మయ్య, శ్రీకాంత్ రెడ్డి ,శ్రీశైలం యాదవ్, లడ్డు ,శివ ,రాజు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్స్ కాలనీలో చలివేంద్రం ఏర్పాటు

ఆర్కేపురం, మార్చి 24 : సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీ వైట్ హౌస్ సమీపంలో దిల్ సుఖ్‌నగర్ ఏరియా శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్, నల్లంకి ధనరాజ్‌గౌడ్,సామాజిక సేవా వేత్త చిలుక ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బేర బాలకిషన్ మాట్లాడుతూ జాతీయ రహదారికి ఆనుకొని చలివేంద్రం ఏర్పాటు చేసిన శెట్టిబలిజ సంఘం సభ్యులను అభినందించారు. ఈ ఎండాకాలంలో స్వచ్ఛంద సేవ సంస్థలు ముందుకు వచ్చి చలివేంద్రాల ద్వారా ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉపయోగపడే విధంగా చూడాలని బాలకిషన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎఫ్‌సీఏ అధ్యక్షులు శ్రీ దంపనబోయిన శ్రీనివాస్, వనస్థలిపురం సంఘం అధ్యక్షుడు పీవీవీ సత్యనారాయణ, పెచ్చేట్టి దేవేందర్ , పీతాని శ్రీనివాస్, రాయుడు గణపతి , సంఘ సభ్యులు పాల మూర్తి , కడలి వెంకటేశ్వరావు ,గుత్తుల బోస్ ,పంపన రామారావు, రాయుడు వెంకటేశ్వరావు ,యనమదల పరమేశ్వరావు ,పంది శ్రీనివాస్ , మురళి తదితరులు పాల్గొన్నారు .

చలివేంద్రాన్ని ప్రారంభించిన బేర బాలకిషన్, ధనరాజ్‌గౌడ్

మెడికల్ కోడింగ్‌లో శిక్షణ

రామంతాపూర్,మార్చి 24 : నిరుద్యోగ యువతకు అప్పటెక్ మహింద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4నెలల పాటు మెడికల్ కోడింగ్ విభాగంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు హబ్సిగూడ సెంటర్ సమన్వయకర్త పురుషోత్తం గోపి తెలిపారు. సోమవారం హబ్సిగూడలో కోర్సులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు శిక్షణ కోసం 20 నుంచి 27 ఏండ్ల వరకు, బీఎస్సీ, ఎం ఎస్సీ,బీఫార్మా,ఎంఫార్మా,బికామ్ ఎంకామ్ విభాగాల్లో ఉత్తీర్ణులైన యువతకు శిక్షణ ఇస్తున్నామన్నారు. వివరాలకు 91544990132, 915 4990131కు సంప్రదించాలన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న భక్తులు

మన్సురాబాద్, మార్చి 24: మన్సురాబాద్ డివిజన్ విజయశ్రీ కాలనీలోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం 9వ వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నాల్గో రోజు ఆలయంలో ప్రాబోధికం, చతుస్థానార్చన ధ్వజపటాధివాసం, గరుడ హోమం, గరుడ వాహన సేవ, ధ్వజారోహణ తదితర పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చీర్క నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 27 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి పోరెడ్డి రమణారెడ్డి, కోశాధికారి బొడిగె లోకేశ్వర్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు జొన్నాడ మోహన్ రెడ్డి, కార్యదర్శి మార్గం రాజేశ్, అర్చకులు కంజర్ల రామకృష్ణాచార్యులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనది

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మురుకుంట్ల అరవింద్ శర్మ, బాలకృష్ణ

ఆర్కే పురం, మార్చి 24 :రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ లో సీనియర్ మైనార్టీ నాయకులు మహమ్మద్ జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ రంజాన్ మాసంలో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ముస్లింలు ఉపవాస దీక్షలో ఉంటారని అన్నారు. రంజాన్ మాసం సహనం, దయ, ఇతరుల పై సానుకూల వైఖరి ఉండాలని నేర్పుతుందన్నారు. తమ సంపాదనలో కొంత భాగం పేదల కోసం ఖర్చు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకృష్ణ,మహమ్మద్ షాహిద్, మహమ్మద్ జాహిద్, మహమ్మద్ ఆసిఫ్, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీ నరసింహారెడ్డి, న్యాలశ్రీనివాస్ రెడ్డి, పెంబర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలి

బడంగ్‌పేట్, మార్చి 24: మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంటి పన్నులు తగ్గించాలని బీజేపీ అధ్యక్షుడు పసునూరి భిక్షపతి చారి, తులసి ముఖేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిషనర్, జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇంటి పన్నులు కనకదుర్గ కన్వెన్షన్ హాల్లో మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు రాష్ట్ర, జిల్లా మున్సిపల్ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు . భారీగా పెంచిన ఇంటి పనులు తగ్గించాలని లేదంటే గురువారం మున్సిపల్ ఆఫీస్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేస్తామన్నారు. అధ్యక్షుడు మాట్లాడుతూ కార్పొరేషన్ లో ఉండే అన్ని కాలనీల అసోసియేషన్ సభ్యులు, ప్రజలందరు రిలే నిరాహార దీక్షలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా నాయకులు మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు మోడల బాలకృష్ణ, బీమ్ రాజ్, కీసర కృష్ణారెడ్డి, గౌరీ శంకర్ జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, కిశోర్, ప్రవీణ్ అమర్నాథ్‌రెడ్డి, గాజుల మధు, లతాశ్రీ, రజినీ కాసోజు అర్పిత, గడ్డం జగన్ జేడీ కుమార్, నాగరాజు, శ్యాంసుందర్, తిరుపతి రెడ్డి, సత్తయ్య, విక్కి సాగర్, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున్, రవి, రఘు, వెంకటేశ్.కృష్ణ,గోలీ శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రంగారెడ్డి సుధాకర్ కాశీరాం యాదవ్, జగన్ ముదిరాజ్, సిద్ధాల శ్రీనివాస్ శ్రీశైలం, ప్రమోద్,కార్తీక్ సాగర్ మనీశ్ కోట్ల గోపాల్ సంపట్ల అనిల్ అశోక్, అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్చరల్ డే వేడుకలు

మన్సురాబాద్, మార్చి 24: వనస్థలిపురం భాష్యం విద్యా సంస్థ కల్చరల్ డే వేడుకలను సోమవారం చింతలకుంట లోని పల్లవి గార్డెన్‌లో నిర్వహించారు. భాష్యం స్కూల్స్ జడ్ ఈవో అంకమ్మరావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలు ఆడడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. కల్చరల్ డే ను పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన అకడమిక్ టాపర్స్ తో పాటు, అటెండెన్స్ లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులను అంకమ్మరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత పాల్గొన్నారు.

ఆశ వర్కర్లను మోసం చేసిన కాంగ్రెస్

పోలీసుల అదుపులో జిల్లా అధ్యక్షురాలు అపర్ణ, సునీత తదితరులు

మలక్ పేట, మార్చి 24: జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ పేరుతో ఆశ వర్కర్లు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం మలక్ పేట పోలీసులు ముసారాంబాగ్ డివిజన్ లోని శాలివాహన నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం, గడ్డి అన్నారం లోని పీహెచ్‌సీలో గల పదిమంది ఆశ వర్కర్లను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మలక్ పేట స్టేషన్ లోనే ఉంచి సాయంత్రం ఉన్నతాధికారి ఆదేశాల మేరకు వదిలిపెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఆశ వర్కర్ల అసోసియేషన్ అధ్యక్షురాలు అపర్ణ మాట్లాడుతూ ప్రస్తుతం రూ. 9000 ఉన్న వేతనాన్ని రూ. 18 వేలకు పెంచుతానని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చి మ్యానిఫెస్టోలో కూడా పొందుపరిచి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా తమను మోసం చేసినందుకు, తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు చలో అసెంబ్లీ పేరుతో అసెంబ్లీ ముట్టడికి తాము సిద్ధమయ్యామన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని పిలుపునివ్వడం జరిగిందన్నారు. చివరకు తమ న్యాయమైన హక్కుల సాధనకు నిరసనను కూడా వ్యక్తం చేయకుండా పోలీసులు ఇలాంటి చర్యలు చేపట్టడం సమంజసం కాదని అన్నారు. న్యాయమైన హక్కుల సాధనకు ప్రతి ఒక్కరికి నిరసన ను వ్యక్తం చేసే హక్కు ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని కూడా కాలరాస్తుందన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఆశ వర్కర్ల అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు అపర్ణ, సునీత, స్వాతి, మంజుల, రాజలక్ష్మి, సుహాసిని, నారాయణమ్మ, మల్లీశ్వరి, జ్యోతి, పుష్ప తదితరులు ఉన్నారు.

హిందూ ముస్లింలు సోదర భావంతో ఉండాలి

శేఖర్ గౌడ్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు, నాయకులు

కందుకూరు, మార్చి 24. హిందూ ముస్లింలు సోదర భావంతో ఉండాలని మార్కెట్ మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో కొత్తగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సొడపు శేఖర్ గౌడ్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో పలువురు ముస్లింలు పాల్గొన్న సమావేశంలో శేఖర్ గౌడ్ తో కలిసి మాట్లాడారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీగా నిలుస్తాయని పేర్కొన్నారు .ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, ఎండీ ఖదీర్, బొక్క సురేందర్ రెడ్డి, అజీజ్ అనేగౌని యాదగిరి గౌడ్, ఫయాజ్ ,ముస్లింలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్

కాప్రా మార్చి 24: లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320సీ డిస్ట్రిక్ కన్వెన్షన్ మద్దూరి స్వరూప రెడ్డి గార్డెన్స్‌లో డిస్ట్రిక్ట్ గవర్నర్ వెన్నెల కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాస్ట్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆర్. సునీల్ కుమార్ హాజరయ్యారు. ఫస్ట్ డిస్ట్రిక్ట్ మహిళ గవర్నర్ ఎస్. గీత సమావేశాన్ని ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్, డిస్ట్రిక్ట్ పీఆర్వో పజ్జురి పావని మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదలను గుర్తించి వారికి సేవలు అందించడంలో లయన్స్ క్లబ్‌లు ముం దుండి ప్రశంసలు పొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ గవర్నర్ ఇన్నారెడ్డి , ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి సెకండ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాడ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయాలి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

హయత్‌నగర్,మార్చి 24 : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని ఆలిండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ రీసెర్చ్‌పర్సన్ రాజశేఖర్, ఏజీఎం సతీశ్ అన్నారు. శ్రీచైతన్యస్కూల్ ఫౌండర్ బీఎస్‌రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ జోనల్ క్రీడాపోటీలు సోమవారం రెండో రోజూ హయత్‌నగర్‌లోని శ్రీచైతన్య స్కూల్ ఖల్సా బ్రాంచ్‌లో జరిగాయి. త్రోబాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్, రన్నింగ్‌లో సాయినగర్ బ్రాంచ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రఘుపతి, జోనల్ ఆర్ఐలు వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,పీఈటీలు అయోధ్య, అమిన్ బాబు, రాజా, ఏవో ప్రమోద్, ప్రైమరీ కోఆర్డినేటర్స్ కామేశ్వరి, సోమేశ్వరి పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

రామంతాపూర్,మార్చి 24: రామంతపూర్‌లోని నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయ అభివృద్ధికి సోమవారం దొడ్డి అశోక్ గుప్తా శ్రీదేవి దంపతులు 1,11,11 రూపాయలు, సంబుపాండయ్య జయమ్మ గుప్తా రూ.51,000 విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో మురళీధర్ నాయర్ రాజిరెడ్డి నరసింహ కురుమ, రామేశ్వర్ గౌడ్ అరుణ్ సాయి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

పీర్జాదిగూడ మార్చి 24: వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీ సుల కథనం ప్రకారం....నిర్మల్ జిల్లా దిల్వార్‌పూర్ మండలసమునధరపల్లి గ్రామానికి చెందిన జంగం రాజన్న (58) ఈనెల 16న బోడుప్పల్ శ్రీలక్ష్మీనగర్ కాలనీలో ఉంటున్న తన బంధువుల ఇంటికి వచ్చాడు. శనివారం ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో పాటు తన గ్రామానికి కూడా చేరు కోలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన ఆచూకీ కోసం వెతికి నా ఫలితం లేకపోవడంతో సోమవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడు ఫిర్యాదులు

కాప్రా: సర్కిల్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ కమిషనర్ జగన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యా దులు అందాయి. ఈ ఫిర్యాదులన్నిటౌన్ ప్లానింగ్ విభాగానికి చెందినవే కావడం విశేషం. కాప్రా డివిజన్ ప్రథమపురి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుం డా, అక్రమంగా కార్ కూలింగ్ ఏసీవర్క్‌షాప్ నిర్మా ణం చేస్తున్నారని, రోడ్డును ఆక్ర మించి అక్రమంగా మరో నిర్మాణం చేపట్టారని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE NALGONDA DISTRICT AT NALGONDA
I.A.No. 129 of 2022
in
O.S.No. 276 of 2019

Between:
P.Shivakumar Goud ...Petitioner/Plaintiff
AND
Mr.B.Sharma @ Bhanwar Lal Byas & Others ...Respondents/Defendants
To
Defendant No. 6
Mr. Vaddepally Srishailam, S/o. V.Venkatesham, Aged about 48 years, Occ: Business, R/o. Plot Nos. 77 & 78, Vinayakanagar, Hayathnagar, Hyderabad-500 070, K.V.Ranga Reddy District (Proposed Defendant).

Please take notice that the Plaintiff filed the above suit for specific performance of the Agreement of Sale and filed a Petition to amendment of Plaint and you are impleaded as Defendant No. 6 in the above suit and since the Summons could not be served on you, the Hon'ble Court posted the matter to 10-4-2025 for your appearance and you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through an Advocate to defend the matter, if any, at 10.30 a.m. on 10-04-2025, failing which the matter will be heard and decided on merits in your absence.

(By Order Of The Court)
**Sd/- P.MUNIKRISHNA